ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు

- మంత్రి పువ్వాడ



2 లో

keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

శనివారం 22, ఏప్రిల్, 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ





# కమ్యూనిజానికి.. ప్రత్యామ్నాయం లేదు



మతోన్మాద శక్తులతో దేశానికి ప్రమాదం బిజెపి దొంగలకు దేశ సంపద దోచిపెడుతుంది.

ప్రజాపోరు ముగింపు సభలో

కూనంనేని, తమ్మినేని

ఖమ్మం రూరల్లో వేలాది మందితో ప్రదర్శన, బహిరంగ సభ



ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

కమ్యూనిజానికి ప్రత్యామ్నాయ శక్తి ఇంత వరకు లేదని ఇక రాబోదని సిపిఐ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శులు కూనంనేని సాంబశివరావు, తమ్మినేని వీరభద్రం తెలిపారు. విచ్ఛిన్నకర శక్తులను, మతోన్మాద శక్తులను అడ్డుకుంటామని బిజెపి వ్యతిరేక పోరాటంలో కలిసి వచ్చే ప్రగతిశీల లౌకిక వామపక్ష శక్తులను కలుపుకుని బిజెపిని గద్దె దించుతామని వారు స్పష్టం చేశారు. సిపిఐ ఖమ్మంజిల్లా సమితి చేపట్టిన ప్రజా పోరు యాత్ర ముగింపు సభ శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డులో జరిగింది. పెద్దతండా నుంచి తరుణి హాట్ వరకు వేలాది మందితో ప్రదర్శన నిర్వహించారు. వరంగల్ క్రాస్ రోడ్డు పెద్దతండా వరకు అరుణ పతాకాలు చేబూని ఎర్ర చీరలు, ఎర్ర చొక్కాలు ధరించిన ప్రజలతో అరుణావర్ణమైంది.



4 లో

# సహనానికి ప్రతీక రంజాన్

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు



2 లో



3 లో

# కార్యకర్తలే బలం.. ప్రజలే బలగం

బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య

# రఘునాథపాలెం మండలంకు కేవలం అభివృద్ధి పైనే రూ.263 కోట్లు ఖర్చు చేశాం

### రూ.67 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి పువ్వాడ

**రఘునాథ పాలెం, కెరటం న్యూస్**

ఖమ్మం నియోజకవర్గం రఘునాధపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు శంకుస్థాపన చేశారు.తొలుత రూ.20 లక్షలతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామంలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన రఘునాథపాలెం నుండి వివి పాలెం వెళ్ళు రోడ్డు %ు%-జంక్షన్ వద్ద సైడు కాలువ మరియు స్లాబు కల్వర్టు నిర్మాణ పనులను ప్రారంభించారు.రూ. 27 లక్షలతో గ్రామంలో నూతనంగా నిర్మించిన 10 అంతర్గత సీసీ రోడ్లను వారు ప్రారంభించారు. మొత్తం రూ.67 లక్షలతో పలు అభివృద్ధి పనులకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. కేవలం అభివృద్ధిపైనే ఇప్పటి వరకు రూ.263 కోట్లు ఖర్చు చేశామన్నారు. అభివృద్ధిపై



చెప్పాలంటే సరిపోదని, దానికి రూ.200 కోట్లకు పైగా అనేక పథకాల ద్వారా అందించామని పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యే గా గెలిచిన నాటి నుండి రఘునాథపాలెం మండలంకు సింహ భాగంలో నిధులు కేటాయించామని, నాటి మండలంను నేడు రఘునాథపాలెంను పోల్చి చూస్తే ఆనవాలే కనిపించవని అన్నారు. ఇంతటి ప్రగతి మన ప్రభుత్వం తోనే సాధ్యమైంది అని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు పూర్తి స్థాయిలో వేయగలిగామని, ఇంకా వేయడానికి ఎక్కడ మిగిలి లేవని, అవసరం ఉన్న చోట వెతికి మరి వేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే రైతులు పొలాలకు వెళ్లేందుకు డొంక రోడ్లు కూడా వదలకుండా వేశామని, గత ఏడాది రూ.2 కోట్లు



%జూ=% నిధులు, మళ్ళీ ఈ ఏడాది రూ.2.40 కోట్లు తీసుకొచ్చి దొంకలు కూడా వెస్కున్నమని దీనితో గ్రామాల రూపు రేఖలే మారిపోయాయని అన్నారు. గ్రామ సర్పంచ్ మెంటెం రామారావు అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలోడీసీసీబీ బ్యాంక్ చైర్మన్ కురాకుల నాగభూషణం, జడ్పీటీసీ ప్రియాంక, వైస్ ఎంపీపీ గుత్తా రవి, సర్పంచ్లు మాదంశెట్టి హరిప్రసాద్, ప్రదీప్, ఆత్మ చైర్మన్ లక్ష్మణ నాయక్, నాయకులు జహీర్ అలీ, మద్దినేని వెంకటరమణ, పిన్ని కోటేశ్వర రావు, అర్ అండ్ బీ ఈఈ శ్యామ్ ప్రసాద్, పీ ఆర్ ఏ ఈ ఈ ఆదిత్య రాజ్, తహసిల్దార్ నర్సింహరావు, ఎంపీడీఓ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# సహనానికి ప్రతీక రంజాన్

**తెలంగాణలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యం**

**లౌకిక వాదంలో కేసీఆర్ దేశానికే ఆదర్శం**

**పండుగలు జీవన స్రవంతిలో భాగం**

**అల్లా అనుగ్రహం, ఆశీస్సులు అందరిపై ఉండాలి**

**అంతా సుఖ,శాంతులతో జీవించాలి**

**ముస్లిం సంక్షేమానికి తెలంగాణా ప్రభుత్వం పెద్దపీట**

**ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు**

**ఖమ్మం, ఏప్రిల్ 21, కెరటం న్యూస్**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ముస్లిం సోదరీ, సోదరీ మణులందరికీ బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అల్లా అనుగ్రహం, ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ ఎల్లవేళలా ఉండాలని, వారు జీవితాలను సుఖ శాంతులతో ఆనందంగా, ఉల్లాసంగా గడపాలని నామ ఆకాంక్షించారు. కోరుకున్న వాటినన్నింటిని వారికి అల్లా ప్రసాదించి, అందరి జీవితాల్లో సుఖ, సంతోషాలు,వెలుగులు నింపాలన్నారు. పండుగలు మన జీవన ప్రవంతిలో ఒక భాగమై, జాతీయతకు, సంస్కృతి వికాసానికి



దోహదం చేస్తున్నాయని అన్నారు. ఏ పండుగ అయినా మానవాళికి హితాన్నే భోదిస్తుందన్నారు. ప్రతి పండుగ వెనుకా ఒక పరమార్ధం దాగి ఉంటుందని, మనిషికి క్రమశిక్షణ నేర్పి, ధర్మాన్ని, దయాగుణాన్ని ప్రబోధించేవే పండుగలన్నారు. ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ పండుగ మంచి హితాన్ని మానవాళికి అందిస్తుందన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం అన్నారు. సహనానికి ప్రతీక రంజాన్ మాసం అని నామ అన్నారు. కరుణ, దాతృత్వం, క్రమశిక్షణ, నిజాయతీ, నిస్వార్ధత, సహనం వంటి వాటి గురించి ఇస్లాంలో ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. లౌకికవాదాన్ని కాపాడడంలో సీఎం కేసీఆర్ దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. తెలంగాణ రాష్ట్రం నేడు మత సామరస్యానికి, గంగా జమున తహజీబ్ కు వేదికగా నిలిచిందన్నారు. సర్వ మతాల సంప్రదాయాలకు, ఆచార వ్యవహారాలకు ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందర్నీ సమానంగా గౌరవించి, ఆదరిస్తుందన్నారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేస్తుందన్నారు. పేద ముస్లిం మహిళలు స్వశక్తితో ఆర్ధికంగా నిలదొక్కుకునేందుకు పండుగ కానుకగా మైనార్టీ కార్పొరేషన్ ద్వారా కుట్టుమిషన్లు అందజేస్తుందన్నారు. సాధిముబారక్ పథకం ఒక చరిత్ర అన్నారు. మైనార్టీల కోసం ప్రత్యేకించి, గురుకులాలు ఏర్పాటు చేసిందన్నారు. విదేశీ విద్యలో భాగంగా రూ.20 లక్షల గ్రాంట్ ను అందిస్తుందన్నారు. అంతేకాకుండా మసీదుల్లో తోఫా గిఫ్ట్ ప్యాకెట్లను అందించడం జరిగిందన్నారు. రంజాన్ పండుగ మానవులకు మార్గదర్శకం చేయడంతో పాటు సత్యాన్ని బోధిస్తుందన్నారు .పవిత్ర ఖురాన్ నిర్దేశించిన జీవన విధానాన్ని గడపడం ప్రధాన విధి అన్నారు. రంజాన్ పండుగ ముస్లింలలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని కలిగిస్తుందన్నారు. ముస్లింలు సూర్యోదయం నుంచి సూర్యస్తమయం వరకు నీరు, ఆహారం, కనీసం ఉమ్మి కూడా మింగకుండా కఠోర ఉపవాస దీక్షలు ఆచరించడం ఎంతో అభినందనీయమన్నారు. రంజాన్ మాసంలో నమాజ్కు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. మసీదు వెళ్లలేని వారు సైతం ఉన్న స్థలాన్నే శుభ్రం చేసుకుని, ప్రార్ధన చేసి, భగవంతుడి కృపకు పాత్రులవుతారని అన్నారు. మానవీయ విలువలను తెలియజేసే పవిత్ర ఖురాన్ గ్రంథం ఎన్నో నైతిక విలువలను మానవాళికి నేర్పుతుందని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు

### - మంత్రి పువ్వాడ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



నెల రోజులపాటు పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలు చేపట్టి రేపు రంజాన్ పర్వదినం జరుపుకోబోతున్న ముస్లిం సోదర సోదరీమణులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఈద్ శుభాకాంక్షలు తెలియ జేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గారి సారథ్యంలో రాష్ట్రంలో గంగా జమున తెహజీబ్ సంస్కృతి, సాంస్కృతిక వికాసం కొనసాగుతుందన్నారు. శాంతి, సౌశీల్యం, దయాగుణం చూపే అల్లా బోధనలు అందరూ అనుసరించాలని, ఈ పండుగ వేళ తెలంగాణ ప్రభుత్వం అందించిన రంజాన్ తోఫాలతో ప్రతి కుటుంబం ఆనందంతో పండగ నిర్వహించుకోవాలని అభిలాషించారు మంత్రి పువ్వాడ. ఈ సందర్భంగా మరోసారి ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సండ్ర

**వనం నాగయ్య, కెరటం న్యూస్**



ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ పండుగ సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య గారు ప్రవిత్ర రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ముస్లింలకు పవిత్ర మైన రంజాన్ పండుగలో ప్రార్థనలు, వారు చేసే ఉపవాసదీక్షలతో శాంతి, సామరస్యం వెల్లివిరియాలని అన్నారు. రంజాన్ సందర్భంగా .ముస్లిములకు పవిత్రమైన రంజాన్ పండుగలో ప్రార్థనలు, వారు చేసే ఉపవాసదీక్షలతో . పవిత్ర మాసంలో పేదలకు సేవ చేసేలా ప్రజల్లో స్ఫూర్తిని కలిగించాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. సమాజంలో శాంతి, సామరస్యం, కరుణ పెంపొందాలని పిలుపునిచ్చారు. అందరకీ అల్లా ఆశీస్సులు ఉండాలని కోరారు. గడిచిన ఎనిమిదేండ్లుగా తెలంగాణలో వెల్లివిరుస్తున్న శాంతి సామరస్యాలు ఈ ఏడాది కూడా కొనసాగే విధంగా ముస్లింలు ప్రార్థనలు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ గారు దేశంలో ఎక్కడా లేనివిధంగా రంజాన్ పండుగ నిర్వహిస్తున్నారన్నారు. మైనార్టీల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేస్తూ వస్తుందని, రాబోయే రోజుల్లో మరింత ఎక్కువ కార్యక్రమాలు చేపట్టనుందని తెలిపారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి టి శ్రీనివాసరావును కలిసిన పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



ఖమ్మం నగరంలో శుక్రవారం పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి టి.శ్రీనివాసరావును వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి ఘనం గా శాలువతో సత్కరించారు. గత కొన్ని సంవత్సరాలుగా వారు అందించిన పలు సేవలను కోనియాడారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షులు వేముల సత్యం , ప్రెసిడెంట్ ఎన్. సమూమేలు , వైస్ ప్రెసిడెంట్ కె.మోసోపు , సెక్రెటరీ జి.వేడెల మోజెస్, జాయింట్ సెక్రెటరీ ఎం.రాజు , ట్రెజరర్ పి.జెకరయ్య తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్‌కు కంచు కోట ఖమ్మం

### నిరుద్యోగ నిరసన దీక్షతో ప్రభుత్వానికి వణుకు పుట్టాలి విలేఖరుల సమావేశంలో వేం నరేందర్ రెడ్డి





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రాష్ట్ర రాజకీయాల్లో ఖమ్మానికి ఓ ప్రత్యేకత ఉందని కాంగ్రెస్ కు ఖమ్మం కంచుకోట అని మాజీ శాసనసభ్యులు వేం నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, మహమ్మద్ జావేద్ లు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నో ఏండ్లుగా నిరుద్యోగ యువత స్టడి రూమ్ ల చుట్టూ తిరుగుతూ కుటుంబాలని వదిలి రేయింబవళ్ళు కష్ట పడి చదువుతుంటే ప్రభుత్వం వారి పట్ల కనికరం లేకుండా ఉద్యోగాలను అమ్మే ప్రయత్నం చేసిందని అన్నారు. నిందితులను పట్టుకోవడంలో కూడా ప్రభుత్వం అంతా సీరియస్ గా ప్రయత్నం చేయలేదని పేపర్ లు కొన్న వాళ్లే బయటకి వచ్చి మేమే పేపర్ లు కొన్నామని చెప్పారు తప్పా ప్రభుత్వ చేసిందేమీ లేదన్నారు. కేసీఆర్ మన నీళ్ళు మన నిధులు, మన నియామకాలు అంటూ మా నీళ్ళు, మా నిధులు, మా నియామకాలు అనే స్థాయికి చేరుకున్నారని అందులో భాగంగానే నేడు ఉద్యోగాలు అమ్ముకుంటూన్నారని అన్నారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క ఆధ్యర్యంలో నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని అన్నారు. ఈ నెల 24న ఖమ్మం పట్టణంలో నిరుద్యోగ నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ నిరసన ర్యాలీ తో రాష్ట్ర ప్రభుత్వ వెన్నుల్లో వణుకు పుట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పాల్గొనున్నట్టు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో ఇల్లందు క్రాస్ రోడ్ నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు సంబాని చంద్రశేఖర్, టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనా రెడ్డి, టిపిసిసి సెక్రటరీ మానవతా రాయ్, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరావు, మహ్మద్ జావేద్, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, దొబ్బల సౌజన్య, బొడ్డు బొందయ్య, మొక్కా శేఖర్ గౌడ్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మాజీ శాసన సభ్యులు తాటి వెంకటేశ్వర్లు, నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, పల్లెబోయిన చంద్రం, మిక్కినేని నరేందర్, ముస్తఫా, రామసహాయం మాధవి రెడ్డి, యర్రం బాలగం గాధర్ తిలక్, మద్ది శ్రీనివాస రెడ్డి, నున్నా నాగేశ్వరరావు, వెంకటరత్నం, రామూర్తి నాయక్, కట్ల రంగారావు, బెల్లంకొండ శరత్, బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే బలం.. ప్రజలే బలగం



### బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య

వనం నాగయ్య, కెరటం న్యూస్

40 డిగ్రీల మండుటెండను సైతం లెక్కచేయని గులాబీ కుటుంబ సభ్యులు..సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడ మండలంలో ఘనంగా బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం విజయవంతంగా జరిగింది. ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమాభివృద్ధి పథకాలతో పాటు సత్తుపల్లి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు ఆర్ధమయ్యేలా వివరిస్తూ ఏర్పాటు చేసిన భారీ హోర్డింగ్ సభికులను ఆకట్టుకున్నాయి. కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందాయి. ఇదే విషయాన్ని కార్యకర్తలకు కరపత్రాల ద్వారా తెలుపుతూ ప్రజల మధ్యకు తీసుకుపోతు ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానం పలుకుతున్నామని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడ మండలం రామనుజరం గ్రామంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హజరవ్వగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, స్థానిక జెడ్పీటీసీ, ఎంపీటీసీ, జెడ్పీపీ, ఎంపీపీ, సర్పంచులు, బీఆర్ఎస్ మండల గ్రామ అధ్యక్షులు, నేతలు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.. ఆత్మీయ సమ్మేళన సమావేశం ప్రారంభించే ముందు గ్రామ అభివృద్ధి పనుల, కెసిఆర్ ఆత్మీయ సందేశ పత్రికలను పంచి భారీ ఊరేగింపుగా సభాస్థలికి చేరుకున్నారు. దాదాపు నలబై డిగ్రీల ఎండను సైతం లెక్క చేయకుండా బీఆర్ఎస్ శ్రేణులు ఆత్మీయ సమ్మేళ నానికి హాజరయ్యారు..ఈ కార్యక్రమంలో పార్టీ బలోపేతం గురించి.. గత ఎనిమిదేండ్లుగా ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభు త్వం అమలు చేసిన సంక్షేమాభివృద్ధి పథకాలతో పాటు సత్తుపల్లి నియోజకవర్గంలో జరిగిన అభి.వృద్ధిని ప్రజలకు ఆర్థమయ్యేలా వివరిస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు హోర్డింగ్స్ స్థానికులను ఆకట్టుకున్నాయి.







## లౌకిక పరిరక్షణే నేటి కర్తవ్యం : నున్నా

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

భారతదేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, దేశంలో లౌకిక తత్వాన్ని కాపాడవలసిన బాధ్యత అన్ని మతాల ప్రజలపై వుందని ఖమ్మం జిల్లా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం సీపీఎం పార్టీ వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో 23వ డివిజన్ లో రంజాన్ మాసం సందర్భంగా పలువురికి రంజాన్ కిట్స్ (తోఫా) అందజేశారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దేశంలో మతోన్మాదం తీవ్రంగా పెరిగింది అని ఆందోళన వ్యక్తం చేశారు. అసలు బిజెపి సిద్ధాంతమే లౌకిక ప్రజాస్వామ్యాన్ని తూట్లు పొడిచే విధంగా వుందని ఆరోపించారు. గుజరాత్ ముఖ్యమంత్రి గా ఆనాడు మోడీ వున్నప్పుడు కూడా ఆ రాష్ట్రంలో మత కల్లోలాలు ఆ రాష్ట్రంలో తీవ్రంగా జరిగాయి అని, తిరిగి ఇప్పుడు మోడీ ప్రధాని అయిన తరువాత దేశంలో మత ఘర్షణలు బాగా పెరిగాయి అని విమర్శించారు. మతాలు మధ్య చిచ్చు పెట్టడం, దేశాన్ని తాకట్టు పెట్టడం.. ఈ రెండు పనులు మాత్రమే మోడీ ప్రభుత్వం చేస్తుంది అని ఆరోపించారు. ఈ దేశం తిరిగి బాగుపడాలంటే కచ్చితంగా మూడోవ సారి బీజేపీ అధికారంలోకి రానివ్వకుండా చూడవలసిన బాధ్యత ఈ దేశ ప్రజలపై వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వై విక్రమ్, జబ్బర్, పిట్టల రవి, బేగం, దాసరి నాగేశ్వరరావు, బాగం అజితా, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, సరస్వతి, పి.రవి, గౌస్, నర్సింగ్ కృష్ణారావు, కూరపాటి శ్రీను, సత్తార్, నాగరాజు, డినేష్, తదితరులు పాల్గొన్నారు

## అల్లా దయతో చల్లగా ఉండాలి

### - ముస్లిం సోదరులకు మాజీ ఎంపీ పొంగులేటి రంజాన్ శుభాకాంక్షలు



ఖమ్మం, కెరటం న్యూస్

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పరస్పర ప్రేమ, శాంతి, సహనాన్ని ప్రబోధించిన రోజుగా రంజాన్ పండుగ జరుపుకుంటారన్నారు. అల్లా సర్వమానవాళికి ఆశీస్సులు అందజేయాలని, అందరి ఆయురారోగ్యాలను కాపాడాలని కోరుకుంటున్నాన న్నారు. రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని అన్నారు.

## పులిపాటి నర్సింహారావు సేవలు శ్లాఘనీయం

### డాక్టర్ పులిపాటి ప్రసాద్ కు మంత్రి పరామర్శ

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్




పులిపాటి విద్యా సంస్థల అధినేత, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ పులిపాటి ప్రసాద్ తండ్రి పులిపాటి నర్సింహారావు అకాల మరణం బాధాకరమని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని పులిపాటి ప్రసాద్ నివాసంలో కీర్తిశేషులు పులిపాటి నరసింహారావు చిత్రపటానికి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నరసింహారావు ఆత్మకు శాంతి చేకూరాలని అజయకుమార్ భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం పులిపాటి ప్రసాద్ ని పరామర్శించి సానుభూతి వ్యక్తపరిచారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో పాటు బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, కార్పొరేటర్ బిక్కసాని ప్రశాంతి, చిరుమామిళ్ల నాగేశ్వరరావు, యూత్ అధ్యక్షులు దేవ భక్తునీ కిషోర్ బాబుగారు, బీఆర్ఎస్ నాయకులు భిక్కసాని జశ్వంత్, జిల్లాబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు మంత్రిప్రగఢ జగన్మోహనరావు, ఖమ్మం నగర ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు గోళ్ళ రాధాకృష్ణమూర్తి, అడ్వొకెట్స్ ఫోరమ్ కన్వీనర్ ఫణిభూషన్ తదితరులు పాల్గొన్నారు..

# కాంట్రాక్ట్ అధ్యాపకుల మెడికల్ బదిలీలలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలి

### -డిస్టఫ్ అయిన గెస్ట్ అధ్యాపకులను కొనసాగించి,జూన్ లోనే రేన్యూవల్ ఆర్డర్ ఇవ్వాలి.

### -యస్.యఫ్.ఐ, డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీల అధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి కి విన్నతి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంట్రాక్ట్ అధ్యాపకుల మెడికల్ బదిలీలలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని,బదిలీల వల్ల డిస్టఫ్ అయిన గెస్ట్ అధ్యాపకులను కొనసాగించి,జూన్ లోనే వారికి రేన్యూవల్ ఆర్డర్ ఇవ్వాలని,విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని యస్.యఫ్.ఐ, డి.వై.యఫ్.ఐ రాష్ట్ర నాయకులు రజినీకాంత్,శ్రీకాంత్, ఎండి.జావేద్ లు డిమాండ్ చేశారు. స్థానిక హైదరాబాద్ లోని విద్యాశాఖ మంత్రి గారి నివాసంలో యస్.యఫ్.ఐ,డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీల అధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి గారికి విన్నతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కాంట్రాక్ట్ లెక్చరర్స్ మెడికల్ బదిలీలలో ఇష్టానుసారంగా కొన్ని అవకతవకలు జరిగాయని,ఫలితంగా అనేక కళాశాలలో వచ్చే విద్యాసంత్సరం నాటికి విధ్యార్థులకు క్లాసులు చెప్పడానికి లెక్చరర్స్ కొరత ఏర్పడుతుందని, ఉదాహరణకు ములుగు జిల్లా వాజేడు జూనియర్ కళాశాలలో ఉన్న కాంట్రాక్ట్ లెక్చరర్స్ అందరు బదిలీ అయ్యారని మరి వచ్చే విద్యాసం వత్సరానికి విధ్యార్థులకు క్లాసులు ఎవరూ చెప్తారని,ఎవరినీ చూసి విద్యార్థులు కళాశాలలో చేరుతారని వారు ప్రశ్నించారు.ఫలితంగా కలశాల మూతబడి పరిస్థితికి వస్తుందని,ఇంకా చాలా కళాశాలలో ఈ పరిస్థితి ఉందనీ, భవిష్యత్ లో పేద,గిరిజన,ఆదివాసీ విద్యను దూరం చేసినట్లు అవుతుందని వారు తెలిపారు.వెంటనే కాంట్రాక్ట్ లెక్చరర్స్ మెడికల్ బదిలీలలో జరిగిన అవకతవకలపై సమగ్రమైన విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు.అలాగే ఈ బదిలీల వల్ల చాలా కాలేజీలలో ఎప్పటినుండో పనిచేస్తున్న అతిధి అధ్యాపకులు డిస్టఫ్ అయ్యారని వారిని యధావిధిగా కొనసాగించాలని,విద్య సంవత్సరం ప్రారంభంలోనే వారికి రెన్యువల్ చేయాలని వారు కోరారు.విద్య సంవత్సరం ముగిసిపోతున్న ఇంతవరకు గత,ప్రస్తుత పెండింగ్ స్కాలర్ షిప్స్,రియాంబర్స్ మెంట్,హాస్టల్స్ మెస్ చార్జీలు పెండింగ్ లో ఉన్నాయని,వెంటనే వాటిని విడుదల చేయాలని,వి పత్రంలో పేర్కొన డిమాండ్స్ అన్ని విద్యాశాఖ మంత్రి గారు స్పందించి వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.



# రోజు రోజుకు పడిపోతున్న మొక్కజొన్న ధర

### మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వం మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని లాలాపురం లో రైతులు నిరసన

**కొణిజర్ల, కెరటం న్యూస్**

రోజు రోజుకు మొక్కజొన్న ధర తగ్గి పోతుంది నిన్న మొన్నటి వరకు 2300 రూపాయలు క్వింటాళ్లు ధర ఉంటే 1700 రూపాయలు కు ప్రైవేట్ ట్రేడర్లు కొనుగోలు చేయడం తో మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం లాలాపురం లో రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు జిల్లా సహాయ కార్యదర్శి కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు మాట్లాడుతూ మార్చి నెల నుంచి రోజు, రోజు కి మొక్కజొన్న ధర తగ్గి ఏడు వందల రూపాయలు పైగా రైతులు నష్టపోతున్నారు అని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 1960 రైతులకు రావటం లేదు అని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలి అని కోరారు. అకాల వర్షాలు వడగండ్ల వానతో రైతులు నష్టపోయి ఉన్నారని మొక్కజొన్న పంట కంకులు విరవడానికి పదివేలు రూపాయలు ఖర్చు అవుతుంది అని దిగుబడి తగ్గింది మరోవైపు ఖర్చు రెట్టింపు అయింది ధర మాత్రం మూడింతలలో ఒక్క వంతు తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని ప్రభుత్వం వెంటనే మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు పారుపల్లి శ్రీనాథ్, గోపవరం సోసైటి డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య, సంక్రాంతి పురుషోత్తం, చింతనిప్పు రామారావు, పాషా, ప్రభాకరరావు,రాచ్చభంట్టి బద్రిన్న, మోదుగు వెంకటేశ్వరరావు, సిద్ధా, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటను కొనుగోలు చేయండి

### ప్రభుత్వానికి విజ్ఞప్తి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం

**ఖమ్మం, కెరటం న్యూస్**

మొక్కజొన్న పంట ప్రభుత్వం కొనుగోలు చేయక పోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే మొక్కజొన్న పంట ను ప్రభుత్వం కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు రైతుల అప్పులు చేసి పెట్టుబడి పెట్టి పండించిన పంట కొనుగోలు చేయకపోవడంతో దళారీలు పాలయ్యే పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వ నిర్లక్ష్యాలు రైతుల పట్ల చూపొద్దని వారు పేర్కొన్నారు ఒక పక్కన అకాల వర్షాలు ఈదర గాలులకు నష్టపోయి మిగిలిన కొద్ది పంట ప్రభుత్వం కొనే పరిస్థితి లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు పంట వచ్చేదా కూడా. పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ప్రభుత్వాలు స్పందించకపోవడం దురదృష్టకరమని వారు విమర్శించారు మొక్కజొన్న పంటను కళ్ళలలో పోసి ప్రభుత్వ కొనుగోలు కోసం రైతులు ఎదురుచూస్తున్నారని వారు పేర్కొన్నారు రైతు లను ఆదుకునేందుకు తక్షణమే పంట కొనుగోలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ഠ

# ల్యాబ్5 పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



ఖమ్మం నగరం నెహ్రు నగర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన లాబ్5 డయాగ్నొస్టిక్స్ కు సంబందించిన పోస్టర్ ను వీడీఓస్ కాలనీ లోని క్యాంపు కార్యాలయం నందు రాష్ట్ర రావణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ నెల 19వ తేదీన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా అన్ని రోగ నిర్ధారణ పరీక్షలు, స్కాన్, ఎక్స్ రే లపై 40శాతం రాయితీ ఈ ఏడాది మొత్తం కల్పిస్తున్నట్లు ఎండీ భాగం కిషన్ రావు ప్రకటించారు. పేదలు, సామాన్యుల సౌకర్థం ఈ నిర్ణయం తీసుకున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యులు జగదీష్, గోంగూర వెంకటేశ్వర్లు, ఆర్.సతీష్ బాబు, గంగరాజు, డా.వై రవీంద్రనాథ్, కే.నారాయణరావు తదితరులు ఉన్నారు.

# రైతులకు పరిహారం పట్ల హర్షం

### రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ నల్లమల

**ఖమ్మం వ్యవసాయం, కెరటం న్యూస్**

ఇటీవల కురిసిన అకాలవర్షాలు వడ గండ్ల వానకు నష్ట పోయిన రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 151.40 కోట్ల ఆర్థిక సాయాన్ని మంజూరు చేసింది ముఖ్య మంత్రి కే సి ఆర్ ఆదేశాలమేరకు ప్రకృతి విపత్తుల నిర్వహణ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా గురువారం ఉత్తర్వులు జారీచేసారనీ అందుకు సీఎం కేసీఆర్ కుప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని రైతుబంధు సమితి ఖమ్మం జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర వ్యాపితంగా 1,51,645 ఎకరాల్లో పంట నష్టం జరిగింది దాదాపు 1,30,988 మంది రైతులకు పరిహారం అందుతుంది దీనితో ఎకరానికి రూ.10వేల చొప్పున రూ.151 .40 కోట్ల సాయాన్ని రైతులకు మంజూరు చేసింది.ఖమ్మం జిల్లాలో 23632 ఎకరాల లో పంటలకు నష్టం వాటిల్లగా రూ.23.63 కోట్లు మంజూరు కావడం జరిగింది దీనితోజిల్లాలో 29496 మంది రైతులకుసహాయం అందుతుంది మరో వారం రోజులలో రైతుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా నగదు జమచేసే విధముగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వ్యవసాయ అధికార్లు ముమ్మర ఏర్పాటు గావిస్తున్నా రు. పంట నష్టం జరిగిన వెంటనే స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిహారం అందిస్తున్న ముఖ్య మంత్రి కే సీ ఆర్ గారికి రైతాంగం తరపున కృతజ్ఞతలు తెలపుకుంటున్నానని రైతు బంధు సమితి ఖమ్మం జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వర రావు తెలిపారు.

# కమ్యూనిజానికి ప్రత్యామ్నాయం లేదు

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని. మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలోనూ, హిందు మతంలోనూ దొంగలు పడ్డారని దేశ సంపదను కొందరు ద్రోహులకు కట్టబెడుతున్నారని మతాన్ని తమకు అనుకూలంగా మార్చుకుని రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. శ్రమ జీవుల పక్షాన పోరాడుతున్న పార్టీలను ప్రశ్నించే వారిని అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని సాంబశివరావు తెలిపారు. బిజెపిని నిలువరించే శక్తి కమ్యూనిస్టులకు ఉందని బిజెపి వ్యతిరేక శక్తులను ఐక్యం చేస్తామని ఆయన తెలిపారు. నిన్న మొన్నటి వరకు పదవుల కోసం అర్రులు. చాచిన వారు ఇప్పుడు కమ్యూనిస్టుల గురించి మాట్లాడుతున్నారని అప్పటి కమ్యూనిస్టులకు ఇప్పటి కమ్యూనిస్టులకు ఉన్న తేడా ఏమిటో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అవకాశ వాద రాజకీయాలకు పాల్పడే వారు విమర్శలు చేస్తే కమ్యూనిస్టులు సహించబోరని ఆయన హెచ్చరించారు. బిజెపినో, కాంగ్రెస్ ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెబుతున్న వారు ఎటువంటి వారో, ఎంత మేర రాజకీయ పరిజ్ఞానం ఉన్న వారో ప్రజలు ఆలోచించాలన్నారు. డబ్బుతో డబ్బు కోసం జరిగే సమ్మేళనాలు ఏ రకం ఆత్మీయ సమ్మేళనాలో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. 100 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన కమ్యూనిస్టులు సంఖ్య పరంగా బలహీనపడవచ్చు కానీ కమ్యూనిస్టు సిద్ధాంతం అజేయం, అజరామరం అన్నారు. దేశంలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని ఈ దేశానికి, సమాజానికి ప్రమాదం ఏర్పడిన ప్రతిసారి కమ్యూనిస్టులు ముందుండి పోరాడతారని సాంబశివరావు తెలిపారు. అధికారం కోసం ప్రజా సమస్యల పరిష్కారం మా ఎజెండా అని ఆయన స్పష్టం చేశారు.

**దేశ సంపదను దోచి పెడుతున్నారు: తమ్మినేని**

దేశ సంపదను బిజెపి పెద్దలు కొందరికీ దోచిపెడుతున్నారని దీనిని నిలువరించేందుకే కమ్యూనిస్టులు పోరాడుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. సిపిఐ ప్రజాపోరు యాత్రకు సంఘీభావం తెలిపిన తమ్మినేని సభలో మాట్లాడుతూ కమ్యూనిస్టులు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించే వారికి ఈ సభ సమాధానం చెబుతుందన్నారు. ఖమ్మం రూరల్ మండల సమితి ఏర్పాటు చేసిన ఈ బహిరంగ సభ రేపటి ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తినిస్తుందన్నారు. బిజెపి సమ న్యాయం గురించి మాట్లాడుతుందని క్రిస్టియన్లు, ముస్లింలు లేని సామాజిక న్యాయం సాధ్యమా అని తమ్మినేని ప్రశ్నించారు. బిజెపిలో నమ ధర్మం లేదని సామాజిక న్యాయం లేదని కేవలం కార్పొరేట్ శక్తులకు రోచిపెట్టడమే బిజెపి ఎజెండా అని తమ్మినేని స్పష్టం చేశారు. బిజెపి ప్రైవేటీకరణ ఫలితంగా రిజర్వేషన్లు దూరమవుతున్నాయని దీనిని మధ్యతరగతి మేధావులు, వివిధ వర్ణాలకు చెందిన వారు గుర్తెరగాలన్నారు. బిసిల లెక్క తేలకుండా రిజర్వేషన్లు అమలు ఎలా సాధ్యమని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలైన పార్లమెంటరీ, కార్యనిర్వాహక న్యాయవ్యవస్థ సహా నాలుగింటిని కేంద్ర ప్రభుత్వం ధ్వంసం చేస్తుందన్నారు. కేంద్ర అనాలోచిత నిర్ణయాలు ప్రజలకు శాపంగా మారాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర విధులు, బాధ్యతలు స్పష్టంగా పేర్కొన్న కేంద్రం రాష్ట్రాల అధికారాలను హరించివేస్తుం దన్నారు. కేసిఆరు బిజెపి తత్వం బోధపడిందని బిజెపి వ్యతిరేక పోరాటంలో ఆయన కూడా నిలిచారని తమ్మినేని తెలిపారు. అందరం ఏకం కావడం, బిజెపిని బొందపెట్టడం ఖాయమని తమ్మినేని స్పష్టం చేశారు. ఈ సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు మహ్మద్ మౌలానా, జమ్ముల జితేందర్ రెడ్డి, యద్రాబాబు, ఏపూరి లతాదేవి, సిద్దినేని కర్ణికుమార్, కొండపర్తి గోవిందరావు, పుచ్చకాయల కమలాకర్, అజ్మీర రామ్మూర్తి, మిడికంటి వెంకటరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, పుచ్చకాయలు సుధాకర్, పగిళ్ల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ చెరలో న్యాయ వ్యవస్థ

## అమర్త్యసేన్ పై చర్యలు చట్ట వ్యతిరేకం

## గెలుపు ఓటములు మాచేతిలోనే

## పోడుభూములకు హక్కుపత్రాలివ్వాలి

## మీడియాసమావేశంలో కూనంనేని

వనం నాగయ్య, కెరటం న్యూస్




బీజేపీ చెరలో దేశంలోని న్యాయ వ్యవస్థ బంధీ అయిందని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని తెలిపారు. ఊచకోతకు పాల్పడిన వారు సైతం నిర్దోషులుగా బయటకు వస్తున్నారని న్యాయ స్థానాల తీర్పు అనేకప్రశ్నలకు తావిస్తుందని ఆయనతెలిపారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ గుజరాత్లో 98 మందిని ఊచకూత కోసిన నిర్దుషులుగా విడుదల చేశారని ఇప్పుడు 11 మంది సజీవ దహనానికి సంబంధించి గుజరాతో కోర్టు విడుదల చేసిన సందర్భంలో వీరిని ఎవరు చంపారన్న న్యాయవాధి ప్రశ్నకు సమాధానం చెప్పలేనిస్థితి నెలకొన్నదన్నారు. కేంద్ర హెరీమ శాఖ మంత్రి పలు నేరాలలో సంబంధమున్న అమిత్షా న్యాయస్థానానికి వచ్చ సాక్షిగా చెప్పడాన్ని కూనంనేని తప్పుపట్టారు. గుజరాత్ మోడల్ పాలన అంటే ఏమిటో అనుకున్నామని కాని రాజ్యాంగ వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకోవడం అని ఇప్పు రుజువైందన్నారు. బిల్కిస్ భాను కేసులో ఏడుగురిని నిర్దోషులుగా ప్రకటించారని ఇంతకంటే బీజేపీ న్యాయ వ్యవస్థను ప్రభావితంచేస్తుంద నడానికి మరో ఉదహారణ లేదన్నారు. న్యాయ వ్యవస్థకు రాజకీయ జార?ం అత్యంత ప్రమాదకరమని సాంబశివరావు తెలిపారు. బీజేపీ పక్కన నిలిస్తే తప్పుచేసినా పర్వాలేదన్నట్లు వ్యవహరిస్తున్నారని, రాజసింగ్ శ్రీరామునితోపాటు గాడ్సే బొమ్మను పక్కనపట్టి ఊరేగింపు చేసినా చర్యలు తీసుకోకపోవడం బీజేపీ తీరును తెలియజేస్తున్నదన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను ప్రభావితం చేస్తున్న బీజేపీని ఓడించక పోతే దేశ భవిష్యత్ ప్రమాదంలో పడుతుందన్నారు. అనేక త్యాగాలతో నిర్మితమైన విశాఖ ఉక్కును కారు చౌకగా మోడీకి కట్టబెట్టాల నిబంధనలు రూపొందించారని ఆయన ఆరోపించారు. లక్షలకోట్ల విలువ చేసే ఉక్కు కర్మాగారాన్ని కారుచౌకగా కట్టబెడుతున్నారని అంబానీ ఆదానిల అనుకూల నిబంధనలు రూపొందిస్తున్నారని బీజేపీ హయాంలో రాజకీయ అవినీతి పెరిగి పోతుందన్నారు. బీజేని ప్రశ్నించే వారిని, బీజేపీ వ్యతిరేక బావ జాలం ఉన్నవారిని వేధింపులకు ఉరిచేస్తున్నారని సాక్షాత్తు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బుల్ అవార్డు గ్రహీత అమర్తసేన క్కు హక్కు పత్రాలందించిన ఆయనను ఖాళీ చేయాలంటూ హుకం జారీ చేయడం వెనుక రాజకీయ కుట్ర దాగిఉందన్నారు. బీజేపీ ప్రశ్నిస్తే వేధింపులు తప్పడం లేదని సాంబశివరావు తెలిపారు. రాజకీయాలలో ధన ప్రభావం పెరిగిపోయిందని అడ్డదిడ్డంగా సంపాదించిన కొంతమంది డబ్బులతో రాజకీయాలను శాసించాలని ప్రయత్నం చేస్తున్నారని సాంబశివరావు తెలిపారు. రూపాయి ఖర్చులేకుండా మీరు ఎక్కడైనా గెలువగలరా అని ప్రశ్నించారు. అసెంబ్లీగేటు తాకనివ్వకపోవడం ఎవరి చేతిలో లేదని ప్రజా విశ్వాసం ఉంటే అది నెరవేరుతుందని కమ్యూనిస్టులుగా ఖమ్మం జిల్లా. నుంచి ఈ దఫా అసెంబ్లీలో అడుగుపెడతామని కూనంనేని స్పష్టం చేశారు. ధనబలం కంటే జనబలం ప్రధానమని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజల పక్షాన నిలబడి కొట్లాడ గలిగేది. కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు. ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టులు ఐక్యమై గెలుపు- ఓటములను శాసించబోతున్నారని గతంలో అదే జరిగిందని సాంబశివరావు తెలిపారు.

### ముఖ్యమంత్రికి వామపక్షాల లేఖ

రాష్ట్రంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి వామపక్షాలు త్వరలో ముఖ్యమంత్రికి లేఖ వ్రాయనున్నాయని సాంబశివరావు తెలిపారు. అర్హులైన గిరిజన, గిరజేతరులకు పోడు పట్టాలు, పంచాయతీ కార్యదర్శుల రెగ్యులైజేషన్ సహా పలు సమస్యలపై లేఖ వ్రాస్తామని సకాలంలో పరిష్కరించక పోతే సమస్యల పరిష్కారానికి ఆందోళన చేపడుతామని సాంబశివరావు తెలిపారు. మీడియా సమావేశంలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితిసభ్యులు యాత్రబాబు, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గసభ్యులు రావి శివరామకృష్ణ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ ఇఫ్తార్ విందు

## పెద్ద ఎత్తున పాల్గొన్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక ముస్లిం సోదరులు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్





ఖమ్మం నగరంలోని సీక్వెల్ రిసార్ట్స్ లో గురువారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పువ్వాడ అజయ్ కుమార్ నేతృత్వంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు,జేఏసీ చైర్మన్ అఫ్జల్ హసన్ గారి పిలుపు మేరకు ఉద్యోగ, ఉపాధ్యాయ ,మరియు కార్మిక, టీఎన్జీవో, టీజీవో, రెవెన్యూ, పంచాయతీ రాజ్, డ్రైవర్స్ , ఫోర్త్ క్లాస్ అసోసియేషన్ ముస్లిం ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జిల్లా జే ఏసీ ఛైర్మెన్ అఫ్జల్ హాసన్ ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథులుగా హాజరయిన రాష్ట్ర హెూంశాఖ మంత్రి వర్యులు మహమూద్ అలీ కి, రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి రాజ్యసభ సభ్యులు శ్రీ వద్ది రాజు రవి చంద్ర గారికి ఎమ్ ఎల్ సీ తాత మధు గారికి ,జిల్లాపరిషత్ ఛైర్మెన్ లింగాల కమల్ రాజ్ గారికి , నగర మేయర్ పూనుకొల్లు నీరజకి జిల్లా కలెక్టర్ శ్రీ వీ పి గౌతమ్ కి, కమీషనర్ అఫ్ పోలీస్ శ్రీ విష్ణు ఎస్ వారియర్ మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి గారికి ,అడిషనల్ జాయింట్ కలెక్టర్ శ్రీ మధుసూదన్ రావు లకు ఇమా మ్మత్ క్లాత్ కప్పి సాదరంగా ఆహ్వానించారు...ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆర్.వి.ఎస్. సాగర్, స్టేట్ అర్గనైజింగ్ సెక్రెటరీ నందగిరి శ్రీను,ఉపాధ్యక్షులు ఎం డి .మజీద్ ,ఖమ్మం టౌన్ అధ్యక్షులు నాగుల్ మీరా,గెజిటెడ్ అసోసియేషన్ నుంచి శ్రీనివాసరెడ్డి,ఖాజామియా,నయీమ్ ,రెవెన్యూ అసోసియేషన్ నుంచి తుం బూర్ సునీల్ రెడ్డి,దొడ్డ పుల్లయ్య,పంచాయతీ రాజ్ నుంచి రాజేష్, డ్రైవర్స్ అసోసియేషన్ నుంచి హకీం, వేణు గోపాల్, ఫోర్త్ క్లాస్ అసోసియేషన్ నుంచి బిక్కురమణలు ,టీ ఎన్ జీ ఓ జిల్లా ,యూనిట్ల మరియు ఫోరంల బాధ్యులు పాల్గొన్నారు.